


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ బుధవారం 01-05-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 116 పేజీలు: 4 వెల : రూ 2-00

## ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ఖమ్మం,ఖమ్మం మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో సైదులు అనే ఆటో డ్రైవర్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసాడు. బిఆర్ఎస్ పార్టీ ఆటో యూనియన్ నాయకుడు పాల్వంచ కృష్ణ ఈ రోజు కాంగ్రెస్ లో చేరుతుండగా కృష్ణ బిఆర్ఎస్ లో ఉన్న సమయంలో కాంగ్రెస్ ఆటో యూనియన్ సభ్యులను అనేక రకాల కేసులు పెట్టి వేధించాడని అతను కాంగ్రెస్ లో చేరితే ఆటో డ్రైవర్లు అనేక మంది మళ్లీ ఆత్మహత్య చేసుకుంటారంటున్న సైదులు అనే ఆటో డ్రైవర్ ఆందోళన వ్యక్తం చేసాడు. దీంతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటిచుకునే ప్రయత్నం చేసారు. అక్కడ ఉన్న కొంతమంది నాయకులు అతడిని శాంతింపచేసారు. గత ప్రభుత్వ పెద్దల అండతో ఆటో యూనియన్ నాయకుడు తమను వేధింపులకు చేసి కేసులు పెట్టించినట్లు చెప్పారు.

# బాలాకోట్ దాడులను ప్రస్తావించిన ప్రధాని మోడీ

బగల్ కోట్(కర్నాటక): దేశంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ బాలాకోట్ దాడుల ప్రస్తావన తెరపైకి తెచ్చారు. బాలాకోట్ పై వైమానికి దాడుల గురించి పాకిస్థాన్ కు సమాచారం ఇచ్చిన తర్వాతే మీడియాకు వెల్లడించామన్నారు. కర్నాటకలోని బగల్ కోట్ ఎన్నికల ప్రచారంలో మోడీ ఈ అంశాన్ని ప్రస్థావించారు. 2019 నాటి బాలాకోట్ దాడుల సమాచారాన్ని దాయాది నుంచి దాచిపెట్టలను కోలేదని తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లను జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు బలితీసుకున్న విషయం తెలిసిందే. దానికి ప్రతిగా ఫిబ్రవిర 26న భారత్ వైమానికి దాడులు చేపట్టింది. జైషే మొహమ్మద్ ఉగ్ర స్థావరాలపై బాంబుల వర్షం



కురిపించింది. మళ్ళీ భారత్ పై కన్నెత్తకుండా గట్టి గుణపాఠం ఇచ్చింది. మిగ్ విమానం కూలి మన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ పాకిస్థాన్ సైనికులకు దొరికిపోయినా, అంతర్జాతీయ ఒత్తిడితో మూడు రోజులకు ఆయనని విడిపించుకోవడం జరిగింది.

# టెన్త్ ఫలితాలు విడుదల



హైదరాబాద్,ఏప్రిల్30 : తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి

**ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు**
**మళ్లీ అమ్మాయిలదే హవా**
**నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్**
**జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు**

స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. బాలురు కంటే 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేట్ విద్యార్థుల్లో 49.73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వీరిలో బాలురు 47.40 శాతం, బాలికలు 54.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌లో కూడా బాలురు కంటే బాలికలు 6.74 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ సంవత్సరం 3927 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం 6 పాఠశాలల్లో మాత్రమే జీరో పాస్ పర్సెంటైల్ నమోదైంది. ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఇకపోతే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.

# కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ



న్యూఢిల్లీ,ఏప్రిల్30 : రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. '400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేసారు. నాతోపాటు మా

**రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగింపు**
**ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా**
**రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి**
**మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ**

పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు' అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు. 2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్‌గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. 'దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది' అని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా..'వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు.

## సర్కార్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: రేవంత్




హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు, పార్లమెంట్ ఇంఛార్జులపై ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ క్యాటిని, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, ఎఐసిసి సెక్రెటరీ విష్ణునాథ్, తదితరలు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సర్కార్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసే అంశంపై ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సిఎం సూచించారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.

## రాహిల్ ను అరెస్టు చేయొద్దు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో మాజీ ఎంఎల్ఏ షకిల్ కుమారుడు రాహిల్ కు హైకోర్టులో ఊరట లభించింది. రాహిల్ కు రెండు వారాల పాటు అరెస్టు చేయవద్దని హైకోర్ట స్టే విధించింది. రెండు వారాల తర్వాత విచారణ ఎదుర్కోవాల్సినదేనని జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి బెంచ్ స్పష్టం చేసింది. రాహిల్ కు హైకోర్టు ఇచ్చిన బెయిల్ ను సవాల్ చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులు అపీల్ కు వెళ్లారు. దీంతో రాహిల్ తరపు న్యాయవాది హైకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు రెండు వారాల పాటు అరెస్టు చేయవద్దని కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.రెండు సంవత్సరాల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక చిన్నారి దుర్మరణం చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కారుపై స్టిక్కర్ ఆధారంగా మాజీ ఎంఎల్ఏ షకీల్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగినప్పుడు కారు షకీల్ కుమారుడు రాహిల్, స్నేహితులు ఆఫ్నాన్, మాజీ ఉన్నట్లు గుర్తించారు. అప్పట్లో కారు తానే నడిపానని ఆఫ్నాన్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. మళ్లీ కేసు రీఓపెన్ చేసి దర్యాప్తు చేయగా ఎ1గా రాహిల్‌ను పోలీసులు గుర్తించారు. దీనిపై రాహిల్ హైకోర్టు ఆశ్రయించడంతో ఈ నెల 18 వరకు అరెస్టు చేయవద్దంటూ కోర్టు ఆదేశించడంతో చంచలగూడ జైలు నుంచి రాహిల్ విడదలయ్యారు. రాహిల్ బెయిల్‌పై పోలీసులు హైకోర్టులో అపీల్ చేయడంతో రెండు వారాల పాటు అరెస్టు చేయొద్దంటూ కోర్టు మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది.





## ఉత్తరాదిలో కాంగ్రెస్ ఉనికే లేదు : జేపీ నడ్డా

లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీ దక్షిణాదిలో సాఫ్..ఉత్తరాదిలో హాఫ్ అని విపక్ష ఇండియా కూటమి చేసిన వ్యాఖ్యలను బీజేపీ చీఫ్ జేపీ నడ్డా తోసిపుచ్చారు. విపక్షాలు భ్రమల్లో విహరిస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. తమిళనాడులో తమ ఓటు షేర్ పెరగడంతో పాటు అక్కడ కొన్ని స్దానాల్లో తాము విజయం సాధిస్తామని నడ్డా చెప్పారు. కర్నాటకలో గత లోక్‌సభ ఎన్నికల్లో సాధించిన విజయాలను నిలబెట్టుకుంటామని, ఈసారి ఏపీలోనూ మెరుగైన ఫలితాలు రాబడతామని చెప్పారు. ఒడిషా, పశ్చిమ



బెంగాల్‌లోనూ తమ పార్టీ ముందుందని నడ్డా వివరించారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘఢ్, రాజస్ధాన్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో విపక్షాల ఉనికే లేదని, వారి అభ్యర్ధులు ఎక్కడా కనిపించరని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ -ఎన్డీయే 400కుపైగా స్ధానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసి డీలా పడిన విపక్షాలు నైరాశ్యంలో సమాజంలో విభజన చిచ్చును రాజేస్తున్నాయని ఆరోపించారు. ఏపీ, కర్నాటకలో వారేం చేశారనే రహస్య అజెండాను కాంగ్రెస్ మేనిఫెస్టో బట్టబయలు చేసిందని దుయ్యబట్టారు. కర్నాటకలోని శివమొగ్గలో నడ్డా ఓ వార్తాసంస్ధతో మాట్లాడారు. ముస్లింల విషయంలో కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఓటమి భయంతో విపక్షాలు సోషల్ మీడియాలో డీప్‌ఫేక్ వీడియోలను వ్యాప్తి చేస్తున్నాయని, రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ సీఎం ఫోన్ ద్వారా సోషల దర్యాప్తు వెల్లడించిందని నడ్డా తెలిపారు.

## కర్నాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం

**లైగింక ఆరోపణలపై రేవణ్ణ సస్పెన్షన్**
**సిట్ విచారణను స్వాగతించిన కుమారస్వామి**
**నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్**

బెంగళూరు,ఏప్రిల్30 : హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఇదిలా ఉంటే..ఈ పరిణామానికి ముందు ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ వివాదం వెనక కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియోల్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా.. అవి అతడివేనన్న ఆధారం ఏంటి.. అయినా సరే నైతికత ఆధారంగా చర్యలు ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేస్తోందన్న మాజీ సీఎం.. వీడియో క్లిప్పులు ఉన్న పెన్‌డ్రైవ్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపిణీ చేశారనే విషయాలపైనా దర్యాప్తు సాగాలన్నారు. 'అసలు ఈ వీడియోల వెనక ఉన్నది ఎవరు? వారు స్త్రీల పరిరక్షకులా అలాగే తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు' అని అన్నారు. ప్రజ్వల్‌పై అభియోగాలు వాస్తవమని తేలితే చట్టప్రకారం శిక్ష తప్పదని గతంలో వెల్లడించారు. కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ప్రస్తావించిన ఆయన.. భాజపాకు, ప్రధాని మోదీకి ఈ కేసుతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇక దేవేగౌడకు, తనకూ ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేదన్నారు. అయితే మహిళలతో అసభ్యకర వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజ్వల్‌కు పార్టీ షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. 'ప్రజ్వల్ రేవణ్ణపై సిట్ దర్యాప్తును స్వాగతిస్తున్నాం. సిట్ విచారణ పూర్తయ్యే వరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మా పార్టీ జాతీయ అధ్యక్షుడికి సిఫార్సు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని జేడీ(ఎస్) కోర్ కమిటీ అధ్యక్షుడు జీటీ దేవెగౌడ తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమని పార్టీ పార్టీ అధినేత హెచ్‌డి కుమారస్వామి అన్నారు. ప్రస్తుతానికి ప్రజ్వల్ రేవణ్ణను సస్పెండ్ చేశామని. సిట్ విచారణ పూర్తయిన తర్వాత నిందితుడు అని తేలితే.. పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని ప్రకటించారు. మరోవైపు తన కొడుకు ప్రజ్వల్ రేవణ్ణతో పాటు తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని జేడీఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్ డీ రేవణ్ణ అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అభియోగాలు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.

## సంపాదకీయం

# ప్రభుత్వోద్యోగ సంఘాల ప్రక్షాళన జరిగేనా?

రాజకీయాల్లో హత్యలు ఉండవు. ఆత్మహత్యలే ఉంటాయనేది నానుడి. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలకు ఇది వర్తిస్తుందేమో. కాల గమనంలో సంఘాల జెండా ఏజెండాలు మారి, సంఘాల ఉనికి ప్రశ్నార్థకం చేస్తున్నారు. ఉద్యోగ నాయకులు కాస్తా, రాజకీయ అవతారలకు ఎగబడుతున్న సంఘటనలు చూస్తున్నాం. ఖద్దరు చొక్కా కోసం పాకులాడటం కనిపిస్తుంది. కండువాలేని పార్టీల కార్యకర్తలనే మచ్చ పడింది. ప్రభుత్వాధినేతలకు క్షీరాభిషేకాలంటూ పరువు తీయడం దురదృష్టకరమే. నాయకుల స్వార్థ ప్రయోజనాలకు, సభ్యులను మోసం చేయడం ఘోర తప్పిదమే. సంఘాన్ని తాకట్టు పెట్టి, పదవులు పొందుతున్న ఘనులెందరో ఉన్నారు నేడు. ఎంతటి దీనస్థితి. మరేంతటి అపఖ్యాతి. హక్కుల కోసం ఆనాడు ఎన్టీఆర్ లాంటి ముఖ్యమంత్రినే ఎదిరించిన సంఘాలా ఇవి. పెన్ డౌన్ నిరసనకుకు దిగిన నాయకులేనా వీళ్ళు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన నాయకత్వం ఇప్పుడు ఎటుపోయిందో అనిపిస్తుంది. సంఘ శ్రేయస్సు విస్మరించి, అందరిలోను రాజకీయ కాంక్షనే. ఫలితమే చరిత్ర హీనులుగా పేరు గడింపు. స్వంత సభ్యులచే ఛీత్కారాలు. నిరసనలకు సభ్యులను తరలించలేని దుస్థితి. సంఘానికి మద్దతు పొందలేని దయనీయం. సంఘ నాయకులు కోరుకున్న పార్టీలకు వ్యతిరేకంగా సభ్యులు పనిచేసే దౌర్భాగ్యం. సంఘాల భవితవ్యమే ప్రశ్నార్థకం. సంఘ వైభవాలు ఇక గత గుర్తులేనేమోననే దుస్థితి? మరోవైపు ప్రభుత్వం మారినందున పరిస్థితుల్లో మార్పు వస్తుందనే ఆశ ప్రభుత్వోద్యోగులది.సాధారణ ప్రభుత్వోద్యోగుల మొర ఆలకించారేమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్టు ఈ నెల 11న ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో అయన ఆత్మీయ సమ్మేళనం పెట్టారు. ప్రభుత్వ గుర్తింపు సంఘాలతోపాటు, రిజిస్టర్డ్ సంఘాలకు ఆహ్వానం పలికారు. సీఎం పిలిచారని హుషారుగా వెళ్లిన నాయకులకు, సూటిగా కొన్ని విషయాలు కుండ బద్దలు కొట్టారు. లోటు బడ్జెట్ లోను ఒకటో తారీకునే జీతాలు ఇస్తున్నామని చెబుతూనే, ఉద్యోగులుకు రావాల్సిన బకాయిలు చెల్లిస్తామని మాటిచ్చారు. పీఆర్సీ, ఓపీఎస్ లపై ఆశలు కల్పించారు. అదే సమయంలో నాలుగైదుగురితోనే నిర్వహిస్తున్న నాయకుల సంఘాలకు ఇక విలువ ఉండబోదనట్టు సంకేతాలిచ్చారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాలకు సైతం అంతర్లీనంగా చురకలంటించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు గుర్తింపు సంఘాలు ఉండాలని, ప్రభుత్వం వాటితోనే సమావేశాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. అంటే అన్నింటికీ మేమేనని చెప్పుకునే సంఘాలకు చెక్ పెట్టారనే అర్థం. గత కొన్నేళ్లలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని, సీఎం రేవంత్ రెడ్డి మార్క్ రాజకీయ పావులు కదిపారనొచ్చు. ఇది కొన్ని పెద్ద సంఘాలకు శరానీఘతమేనని చెప్పొచ్చు. ఎలాంటి ఎన్నికల ప్రక్రియ లేకుండా అప్పనంగా ఆన్ డ్యూటీ (ఓడీ) సౌకర్యం అనుభవిస్తున్న సంఘాల గొంతులో అయన పచ్చి వెలక్కాయ వేసినట్టే. సునిశితంగా పరిశీలిస్తే, ఖద్దరు చొక్కా కోసం పరితపిస్తున్న ఉద్యోగ నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి దెబ్బ కొట్టారనే అనుకోవచ్చు. ఉద్యోగ సంఘాలను ప్రక్షాళన చేసేలా కనిపిస్తున్నాయి ముఖ్యమంత్రి చర్యలు. ప్రతిపక్షంలో తాను చూసిన ఉద్యోగ సంఘాలను, వాటి పరిస్థితులను మార్చాలనే కంకణం కట్టుకున్నట్టు అగుపిస్తున్నారు. కానీ ఎక్కడ దీన్ని కనిపించనీయడం లేదు. పక్కాగా ప్రణాళిక అమలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాజకీయ జేఏసీ చైర్మన్, తెలంగాణ జన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాంలకు కీలకమైన ఉద్యోగ సంఘాల బాధ్యతలు అప్పగించారు. ఉద్యోగ సంఘాలకు, ప్రభుత్వానికి వారధులుగా వీరిని నియమించారని తెలుస్తుంది. సీఎం నమ్మిన బంటులు కాబట్టే వీరికి ఈ బాధ్యతలు. ఇదే సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ సీటు ఖాయమని కుండ బద్దలు కొట్టడంలో అర్థం దాగుంది. అయన పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగి, తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ సంఘాలను సైతం నడిపించిన వ్యక్తి కాబట్టి. అంతేకాకుండా ఎక్కడ పెంచాలో ఎక్కడ తుంచాలో అన్నట్టు ఉద్యోగ సంఘాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళ్లడం సాధారణ ఉద్యోగుల్లో కొత్త ఆశలు మొలకెత్తిస్తుంది. సంఘాల స్వార్థ నాయకుల్లో మాత్రం అలజడి రేపుతోంది.ముఖ్యంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు కొత్త చిక్కులు వచ్చి పడేలా కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో 3 నవంబర్ 2022న వెలువరించిన జీవో 2069 ప్రకారం ప్రస్తుతం 11గుర్తింపు సంఘాలు ఉన్నాయి. ఇందులో టీఎన్జీవో, తెలంగాణ సచివాలయ, రెవెన్యూ, నాల్గో తరగతి ఉద్యోగ సంఘాలే పరిపాలన విభాగానికి చెందినవి. మిగతా ఆరు సంఘాలు బోధన వృత్తికి చెందిన ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు ఉన్నాయి. ప్రస్తుతం వీటి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు ఏడాదంతా ఆన్ డ్యూటీ లభిస్తుంది. వీరు విధులకు హాజరు కాకుండా సంఘ కార్యకలాపాలకు వెళ్ళవచ్చు. అయినా అన్ డ్యూటీ సౌకర్యం కింద జీతం లభిస్తుంది. సీఎం తాజా ఆలోచన ప్రకారం ప్రతి శాఖకు గుర్తింపు సంఘం ఉండాల్సి ఉంటుంది. ఈ లెక్కన 33 ప్రభుత్వ శాఖలకు 33 గుర్తింపు సంఘాలు ఏర్పడుతాయి. అప్పుడు అన్నింటికీ మేమే నని చెప్పుకుని తిరిగే సంఘాలకు సంకటం తప్పదు. సంబంధిత శాఖ సమస్యలు ఆ శాఖ నాయకులే ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుంది. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే నాయకులకు విలువ లేకుండా పోతుంది. అందుకే సాధారణ ఉద్యోగులు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ఉద్యోగ సంఘాల్లో కేంద్రీకృతమైన నాయకత్వాన్ని వికేంద్రీకరణ చేసేలా, నాయకత్వం కొందరి చేతుల్లో లేకుండా అందరి హస్తాల్లో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి దిద్దుబాటు చర్యలు చేపట్టారని కొనియాడుతున్నారు. కొన్ని సంఘాల నాయకుల గుండెల్లో మాత్రం, అప్పుడే గునపాలు దిగుతున్నాయి. ఎక్కడ పెట్టి తొక్కాలో అక్కడ పెట్టి తొక్కాడని హైరాన చెందుతున్నారు. ఇకపై తమ పైరవీలు, ఇష్టారాజ్యం సాగదనే ఆందోళన వారిలో కనిపిస్తుంది. ఖద్దరు చొక్కా కలగానే మిగులుతుందా? కాదంటే ఉద్యోగం వదిలేయల్సిందేనా? రెండు పడవల మీద ప్రయాణం ఇక ప్రమాదమేనా అంటూ లోలోన కుమిలిపోతున్నారు. అయితే ఆర్టీసి, సింగరేణి సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించి, గెలిచిన సంఘాన్ని ప్రభుత్వ గుర్తింపు సంఘంగా గుర్తించే ఆనవాయితీ ఉంది. మరి ఇప్పుడు ప్రతి ప్రభుత్వ శాఖకు గుర్తింపు సంఘం ఎలా ఇస్తారో చూడాలి. ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించి, గెలిచిన సంఘానికి గుర్తింపు ఇస్తే మాత్రం సంఘాల ప్రక్షాళన ఖాయం. ఎందుకంటే స్వార్థ ప్రయోజనాలకుపోతే, ఆ సంఘాన్ని ఉద్యోగులు ఓడిస్తారని భయం. అందుకే తప్పులు చేయకుండా, సంక్షేమం, హక్కులు, డిమాండ్ల సాధనకు నాయకులు పనిచేసే ఆస్కారం ఉంటుంది. బహుశా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ఇదే కాబోలు. చూడాలి మరి రానున్న రోజుల్లో ఏం జరగనుందో.



కెంపుల నాగరాజు
జిల్లా అధ్యక్షులు
తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్
నిజామాబాద్9989075383

# పది ఫలితాల్లో శాంతినికేతన్ హైస్కూల్ ప్రభంజనం



**వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు**
**ఫలితాలపై చైర్మన్ ప్రవీణ్ కుమార్ హర్షం**
**విద్యార్థుల తల్లితండ్రులలో హర్షతిరేకాలు**
**ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రశంసలు**

నిజామాబాద్ ఏప్రిల్ 30(లోకంతీరు): నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లోగల శాంతినికేతన్ హైస్కూల్ (ఓల్డ్ రాఘవ హైస్కూల్) పదో తరగతి ఫలితాల్లో రికార్డు సృష్టించింది. ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. పదో తరగతిలోని విద్యార్థులంతా ఉత్తీర్ణులై, పాఠశాల ఖ్యాతిని ఇనుమడించారు. నూతన యాజమాన్యం అధ్వర్యంలో కొనసాగుతున్న శాంతినికేతన్ హైస్కూల్ (ఓల్డ్ రాఘవ హైస్కూల్), వరుసగా రెండో ఏడాది ఫలితాల్లో సైతం వంద శాతం ఉత్తీర్ణత సాధించడం, రికార్డు ఫలితాలతో ప్రభంజనం సృష్టించడం విశేషం. దీంతో శాంతినికేతన్ హైస్కూల్ పేరు, విద్యార్థుల్లో, జిల్లాలో మరింతగా మార్మోగుతోంది. ఈ సందర్భంగా శాంతినికేతన్ హైస్కూల్ ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ....ప్రణాళిక ప్రకారం విద్యను అందించడమే తమ విజయ రహస్యమని తెలిపారు. ప్రతి విద్యార్థిలోని బలాలు, బలహీనతలు గుర్తించి, ప్రత్యేక అవగాహనతో బోధన చేయడమే తమ పాఠశాల గొప్పతనమని వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడికి కొందరు విద్యార్థులను కేటాయించి, వారందరు ఉత్తీర్ణత సాధించేలా, ఉపాధ్యాయులకు బాధ్యతలు ఇవ్వడంతోనే వరుసగా రెండో ఏడాది సైతం మెరుగైన ఫలితాలు సాధించినట్టు పేర్కొన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాఠాలు బోధించడంతోనే, వరుసగా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను వెలికితీయమే, శాంతినికేతన్ హైస్కూల్ తొలి ప్రాధాన్యతనని చెప్పారు. ఐఐటి, నీట్ పరీక్షలకు ముందునుంచే అవగాహన కల్పిస్తూ, లోతైన పాఠ్యాంశ విశ్లేషణలతో బోధిస్తున్నామని వివరించారు. సౌత్ ఇండియాలోనే తొలిసారిగా త్రీడీ యానిమేషన్ బోధనతో ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నామని, ఇదెంతో విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఆకట్టుకుంటుందన్నారు. వరుసగా రెండో ఏడాది సైతం వంద శాతం ఉత్తీర్ణత ఫలితాల వెనుక, తమ ఉపాధ్యాయుల కష్టం వెలకట్టలేనిది పొగిడారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారంతోనే ఉత్తమ ఫలితాలు పొందామన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తులో ఇలాంటి ఉత్తమ ఫలితాలు, ఘనతలు మరిన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని, పదో తరగతి విద్యార్థులను అయన ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.

# ఇంటర్ ఫలితాల పై సమీక్ష...



**ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు.....**
**ఇంటర్ విద్య అధికారి రవికుమార్.**

నిజామాబాద్,ఏప్రిల్ 30(లోకంతీరు):2023-24 విద్యా సంవత్సరానికి ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు తరగతులను నిర్వహించి వారి ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీ టి. రవికుమార్ తెలియజేశారు. ఇంటర్ వార్షిక పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల లో సాధించిన ఫలితాలపై జిల్లా ఇంటర్ విద్య అధికారి మంగళవారం తన కార్యాలయంలో ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపాల్ లను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం మేరకు ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు సబ్జెక్టుల వారీగా ఫలితాలను సమీక్షించి ఆయా సబ్జెక్టుల లెక్చరర్ల ద్వారా వెంటనే బోధనా తరగతులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ తరగతులు ఫెయిల్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 24వ తేదీ నుండి నిర్వహించనున్న సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులందరూ ఈ తరగతులను హాజరుకావాలని అన్నారు. కాగా ఫెయిల్ అయిన విద్యార్థులకు వెంటనే పరీక్ష ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో తరగతులను నిర్వహించేందుకు అధ్యాపకుల సేవలను కచ్చితంగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. విషయ పరిజ్ఞానం తక్కువగా ఉన్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని వారు ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యే విధంగా సప్లిమెంటరీ పరీక్షలకు సంసిద్ధం చేయాలని అన్నారు. సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత తక్కువ సాధించడానికి గల కారణాలను కూడా జిల్లా ఇంటర్ విద్య అధికారి అడిగి తెలుసుకున్నారు. పేద, బడుగు, మైనారిటీ, బలహనవర్గాలకు చెందిన విద్యార్థులు చదివే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతి ప్రిన్సిపాల్ తరగతులు నిర్వహణ పై ఖచ్చితంగా వ్యవహరించాలని అన్నారు.

# రాజంపేట మండల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

లోకంతీరు రాజంపేట ఏప్రిల్ 30:రాజంపేట మండలంలోని బస్వన్న పల్లి గ్రామానికి చెందిన పలువురు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పార్టీలో ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ లుబండారి శ్రీనివాస్, సుజాత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి భాగ్యలక్ష్మి, బ్రహ్మం, డైరెక్టర్ సాయిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ



కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్, బన్సీలాల్, జనరల్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నరేష్, మండల నాయకులు సంజీవ రెడ్డి, సహదేవ్, మల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ ఐదు నియోజకవర్గాల్లో బస్సు ఎందుకు మిస్సు

హైదరాబాద్, ఏప్రిల్ 30 (న్యూస్ పల్స్)బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోయిన పరువును లోక్ సభ ఎన్నికల్లో నిలుపుకోవాలని జనానికి చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక స్థానాల్లో గెలిపించి తన నాయకత్వంలో ఇంకా పస తగ్గలేదని నిరూపించుకోదలచుకున్నారు. అన్ని రకాలుగా ఈ ఎన్నికలు ఆయనకు ఒక ఛాలెంజ్ అని చెప్పాలి. ఈ గెలుపుతో తానేంటో చూపించాలని భావిస్తున్నారు. తనపైనా, నాయకత్వంపైనా, పార్టీపైనా వచ్చే విమర్శలకు చెక్ పెట్టాలన్న ప్రయత్నంలో ఉన్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒక వైపే. నిజానికి సర్వే రిపోర్టుల ఆధారంగా కీసీఆర్ పార్టీ రెండు స్థానాల లోపే పరిమితం అని తెలుస్తోంది. ఇక బస్సు యాత్ర షెడ్యూల్‌లో కేసీఆర్ కొన్ని నియోజకవర్గాలను టచ్ చేయడం లేదు. దీంతో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని తెలంగాణ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.మొదటి నుంచి అనుమానిస్తున్నట్లుగా కేసీఆర్ ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత తన మైండ్ సెట్ మార్చుకోనున్నారని టాక్ వినిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల ఘట్టం పూర్తి కాగానే లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితకు బెయిల్ లభించే సూచన కనిపిస్తోందని రాజకీయ పండితులు చెబుతున్నారు. అంతేకాదు, ఆ తర్వాత బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేసే ప్రక్రియ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ అండ్ కో చేసిన స్కాములన్నీ కాంగ్రెస్ వెలికి తీయడంతో కేసుల భయం పట్టుకుంది. అందుకే, బీజేపీతో చేతులు కలిపితేనే బెటర్ అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కేసీఆర్ బీజేపీ బరిలో ఉన్న కొన్ని నియోజకవర్గాలలో నామమాత్రపు అభ్యర్థులను బరిలోకి దింపడమేగాక, తన బస్సు యాత్ర షెడ్యూల్‌లో ఆ నియోజకవర్గాల జోలికి వెళ్లడం లేదని అంటున్నారు.తెలంగాణకు కేంద్ర బిందువైన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి మహ్మద్ వలీవుల్లా సమీర్, బీఆర్ఎస్ తరఫున గడ్డం శ్రీనివాస్ యాదవ్ బరిలో ఉన్నారు. మాధవీలత తొలిసారి ఎలాంటి రాజకీయ అనుభవం లేకున్నా సీటును సంపాదించుకున్నారు. కేంద్రంలో పెద్దల అండతో ఓటమి ఎరుగని అసదుద్దీన్‌ను ఢీ కొంటున్నారు. అయితే, ఆమెతో లోపాయికారీగా సహాయసహకారాలను అందించేందుకు బీఆర్ఎస్ తెర వెనుక రాజకీయం నడిపిస్తోందని అంతా అనుకుంటున్నారు. అందుకే, ఈ నియోజకవర్గం కేసీఆర్ బస్సు యాత్ర షెడ్యూల్ లో లేదంటున్నారు.గ్రేటర్ హైదరాబాద్లో రాజకీయంగా సికింద్రాబాద్ లోక్సభ స్థానం చాలా కీలకమైంది. అక్కడ గెలుపు జెండా ఎగురవేయడం కోసం అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తాయి. ప్రధాన పార్టీలు అభ్యర్థులను ముందే ప్రకటించి, ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీజేపీ తరఫున కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి పద్మారావు గౌడ్ బరిలో నిలిచారు. త్రిముఖ పోటీ నెలకొన్న సికింద్రాబాద్లో రాజకీయం రసవత్తరంగా మారింది. గత ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఈసారి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. దానంను ఎలాగైనా ఓడించాలనే కసితో ఉన్న కేసీఆర్ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డిని గెలిపించే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే కేసీఆర్ బస్సు యాత్రలో ఈ నియోజకవర్గాన్ని టచ్ చేయడం లేదని వివరిస్తున్నారు. పైగా, మోదీకి కేసీఆర్‌కు మధ్యవర్తిత్వంగా కిషన్ రెడ్డి పావులు కదుపుతున్నారని అంటున్నారు.హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గం రాజకీయంగా చాలా స్పెషల్. ఒకసారి ఎంపీగా ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన నేత, ఐదేళ్లు తిరిగేసరికి మరో పార్టీలో జంప్ చేయడం ఆనవాయితీగా మారింది. గతంలోనూ, ఇప్పుడూ ఇదే సీన్ రిపీట్ అవ్వగా ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీల తరఫున పోటీ చేస్తున్న వారు కూడా ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలోకి మారిన వారే. జంపింగ్ జపాంగ్ రాజకీయానికి కేరాఫ్‌గా మారిన నియోజకవర్గమే చేవెళ్ల. బీజేపీ తరఫున కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారని సమాచారం.

అందుకే కేసీఆర్ బస్సు చేవెళ్లలోనూ లేకుండా చేశారని రాజకీయ పండితులు ఆరోపిస్తున్నారు.30 లక్షల పైచిలుకు ఓటర్లతో దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంపై మూడు ప్రధాన పార్టీలు కన్నేశాయి. ఈ నియోజకవర్గాన్ని ఎలాగైనా కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకెళ్తుండగా, బీఆర్ఎస్ వెనుకబడింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచిన ప్రస్తుత సీఎం రేవంత్రెడ్డి ఈ సీటును ఎలాగైనా కాపాడుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గట్టి పట్టున్న మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి భార్య, వికారాబాద్ జడ్పీ ఛైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డికి టికెట్ ఇచ్చింది. ఇక కారు పార్టీ, మల్కాజిగిరి అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని బరిలోకి దింపింది ఇప్పటివరకు ఇక్కడ కాషాయ జెండా ఎగరకపోవడంతో ఈసారి కచ్చితంగా గెలిచి తీరాలనే కసితో పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయి. ఇక్కడ కూడా లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని.. కేసీఆర్ బస్సు ఇక్కడ ఆపంది అందుకేనని అంతా అనుకుంటున్నారు

# మాధవీలతకు వ్యూస్... ఓట్లుగా మారతాయా...




హైదరాబాద్, ఏప్రిల్ 30,)తెలంగాణలో అన్ని లోక్‌సభ నియోజకవర్గాల కంటే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది మాత్రం హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గమే. ఎందుకంటే ఇందుకు ప్రత్యేక కారణాలున్నాయి. ఒకరు ముస్లింపార్టీకి చెందిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేస్తుండగా, ఆయనపై రూపంలోనూ, భాష?యంలోనూ హిందుత్వాన్ని కనపరుస్తున్న కొంపెల్ల మాధవీలత బీజేపీ నుంచి బరిలోకి దిగుతుంది. కొంపెల్ల మాధవీలత ఎంపికే అనూహ్యంగా జరిగింది. ఎందుకంటే ఆమె బీజేపీలో ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలలో కూడా ఆమె ఎక్కడా కనపడలేదు. అసలు పార్టీ సభ్యత్వం ఉందో కూడా తెలీని పరిస్థితుల్లో కొంపెల్ల మాధవీలతను బీజేపీ తమ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. కొంపెల్ల మాధవీలత ఎంపిక ఆషామాషీగా జరగలేదు. ఆమె హైదరాబాద్ లో పేరెన్నికగన్న విరించి ఆసుపత్రి అధినేత సతీమణి. డబ్బుకు కొదవలేదు. మంచి మాటకారి. మొన్నటి వరకూ కొంపెల్ల మాధవీలత అంటే ఎవరికీ తెలియదు. కానీ కొన్ని నెలల నుంచి సోషల్ మీడియాలో ఆమె వీడియోలు వైరల్ అవుతున్నాయి. హిందుత్వ గురించి ఆమె చెప్పే విధానం అందరినీ ఆకట్టుకుంటుంది. పక్కా హిందుత్వ వాదిగా ఆమె స్క్రీన్ పై కనపడుతుండటం కూడా కొంత కలసి వచ్చిందనే అంటున్నారు. అందుకే మరో విషయాన్ని ఆలోచించకుండా బీజేపీ కేంద్ర నాయకత్వం కొంపెల్ల మాధవీలత ను హైదరాబాద్ బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసిందన్న కామెంట్స్ కూడా పార్టీలోనే వినపడుతున్నాయి. నిజానికి అసదుద్దీన్ ఒవైసీని పాతబస్తీలో ఎదుర్కొనడం అంత ఆషామాషీ కాదు. 1984 నుంచి 2004 మధ్య ఎంఐఎం అధినేత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఆరు సార్లు ఎంపీగా అక్కడ గెలిచారు. ఆ తర్వాత 2004 నుంచి నాలుగు ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ ఇక్కడ జెండా పాతేశారు. పాతబస్తీలో గెలుపు అంటే అంత సులువు కాదు. ఇప్పటికే పాతబస్తీలో అనేక దొంగ ఓట్లను తొలగించడంలో కొంత వరకూ సక్సెస్ అయ్యారని బీజేపీ వర్గాలు ఒకింత సంతోషంగా ఉన్నాయి. దొంగ ఓట్ల తోనే ఎప్పుడూ గెలుస్తారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కానీ అసద్ భాయ్ ను ఓడించడం అంటే మాటలు కాదు. కానీ కొంపెల్ల మాధవీలత కు తొలి జాబితాలోనే సీటు దక్కడం చర్చనీయాంశంగా మారింది. మాధవీలత పుట్టింది పాతబస్తీలోనైనా ఆమె గెలవగల సత్తా ఉందా? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.వేషధారణ చూసి ఆమెను తక్కువగా కూడా అంచనా వేయలేం. ఆమె నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. కోటిలోని ఉమెన్స్ కాలేజీలో పొలిటికల్ సైన్స్ లో పీజీ చేశారు. భరత నాట్య కళాకారిణిగా కూడా గుర్తింపు ఉంది. పాత బస్తీలో అనేక సేవా కార్యక్రమాలను గత కొద్ది రోజులుగా నిర్వహిస్తూ వెళుతున్నారు. అదే ఆమెకు కలసి వచ్చిందంటున్నారు.

# నేడే “మేడే” ప్రపంచ కార్మిక దినోత్సవం

## ప్రపంచ కార్మిక సంఘాల దినోత్సవం..!

## అన్ని రకాల కార్మిక సంఘాల అభ్యున్నతి కోసం మేడే..!










కామారెడ్డి జిల్లా రామారెడ్డి ఏప్రిల్ 30 లోకం తీరు ప్రపంచ కార్మిక దినోత్సవం.. పోరాడితే పోయేదేమీ లేదంటూ..! బానిసత్వం, వెట్టిచారికికి వ్యతిరేకంగా, శ్రమదోపిడీని ఎదురిస్తూ కార్మిక లోకం కీలక హక్కులు సాధించుకున్న దినం మే డే. శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనం, రోజుకు 8 గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న “ మే 1” ని ఇండియా సహా వందలాది దేశాలు ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకొంటాయి.మే 1 అంటే ‘మేడే’....!దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని ‘లాయల్టీ డే’గా వ్యవహరిస్తున్నారు. ఇండియా సహా చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు.కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేకున్నా 1886లో అమెరికాలోని షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం....!నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు.మానవుడు చక్రం కనిపెట్టడం నాగరికత మార్పునకు, కాల క్రమంలో పారిశ్రామికీకరణకు దారితీయగా, కార్ల్ మార్క్స్ శ్రమదోపిడీని నిర్వచించిన తర్వాత కార్మిక పోరాటాలు, హక్కుల స్పృహ క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ‘ప్రపంచ కార్మికులరా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప..’ అని ఎలుగెత్తి చాటాడు కార్ల్ మార్క్స్..!కార్ల్ మార్క్స్ నినాదం...!పోరు నినాదమై ప్రపంచ కార్మికులను ఆకర్షించింది. ఇదే స్ఫూర్తితో 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు శ్రమశక్తికి తగిన గుర్తింపు, పనికి తగిన వేతనం, పనిగంటల తగ్గింపు డిమాండ్‌తో పారిశ్రామికవేత్తలపై తిరగబడ్డారు.రోజుకు 18 గంటలు,16 గంటలు పని చేయలేమని, బానిసత్వంతో బతకలేమని నినదించారు. ఈ పోరాటంలో నాటి పెట్టుబడిదారి (యజమాని) వర్గం కొందరు వందలాది మంది కార్మికులనుపొట్టనపెట్టుకున్నది. ఈ పోరాటం తర్వాతే ప్రపంచ కార్మికులు రోజుకు 8 గంటల హక్కును సాధించుకున్నారు.1889 నుంచి 1890 వరకు...!అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. నాటి అమరుల త్యాగానికి ప్రతీక ‘మే డే’. ఏటా మే 1వ తేదీన ““ప్రపంచ కార్మికుల దినోత్సవం” జరుపుకుంటున్నాం. కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలూ, నిరసన ప్రదర్శనలూ చేపట్టడం పరిపాటైంది.1900 నుంచి 1920 వరకూ..!యూరప్‌లో ప్రభుత్వ, ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మే డే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరవాతి దశకాల్లో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు.రెండో ప్రపంచ యుద్ధం తరవాత యూరోపియన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి రావడం మొదలయ్యాయి.అటు సంక్షేమ పథకాల అమలుతో పాటు నిరసన...!కార్యక్రమాలకూ మే 1 వేదికగా మారింది. వేర్వేరు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థపై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలయ్యాయి. అనేక ఇతర కార్మిక ఉద్యమాలూ మే డే నాడే ప్రాణం పోసుకున్నాయి.భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ట్రేడ్ యూనియన్లు ఇదే రోజున ధర్నాలతో పాటు ర్యాలీలు, ఇతర ప్రదర్శనలనూ చేపడతాయి. కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలూ మెరుగవ్వాలన్నది చాలాకాలంగా లేబర్ యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా మారింది. అందుకే కారల్ మార్క్ ప్రపంచ కార్మికులారా ఏకంకండి బానిస సంకెళ్ల విముక్తికై శ్రమించి ఏ కతాటిపై తరిమికొట్టే ఆయుధం ఒక కార్మిక శక్తి మాత్రమే ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కారల్ మార్క్ కు దక్కింది.

## ప్రభుత్వ సలహాదారు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఉప సర్పంచ్



లోకంతీరు రాజంపేట ఎప్రిల్ 30రాజంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ మరియు పి ఏ సి ఎస్ డైరెక్టర్ సాయిబాబా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ ఆలీకి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహిరాబాద్ ఎంపీగా సురేష్ షెట్కార్ ను భారీ మెజారిటీతో గెలిపంచేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పెద్దమ్మల మల్లేష్, భిక్షపతి, మ్యాకల నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై పాల్గొన్న కలెక్టర్-- కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 లోకం తీరు మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ లో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సహాయ రిటర్నింగ్ అధికారులు నోడల్ ఆఫీసర్లు, వాణిజ్య పన్ను లు ఆదాయపన్ను శాఖల అధికారులు వివిధ ఎన్నికల బృందాల తో జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి,వ్యయ పరిశీలకులు మోతీలాల్ షెటే, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్ మాధవి, జహీరాబాద్ నియోజకవర్గంలోని ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయనకు మేజర్ శస్త్రచికిత్స జరిగింది.. రాఘవ్ చద్దా అదృశ్యంపై ఢిల్లీ మంత్రి క్లారిటీ



ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా గత కొంతకాలంగా భారత్‌లో కనిపించడం లేదు. ముఖ్యంగా ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత కూడా ఆయన ప్రత్యక్షం కాలేదు. దీంతో యంగ్ లీడర్ అదృశ్యంపై మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపించాయి. కేసుల భయంతో ఆయన విదేశాలకు పారిపోయారంటూ పుకార్లు వ్యాపించాయి. అయితే, ఆ పుకార్లకు ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తాజాగా ఫులుస్టాప్ పెట్టారు. కంటి శస్త్రచికిత్స కోసం రాఘవ్ చద్దా యూకే వెళ్లినట్లు వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం మీడియాతో సౌరభ్ భరద్వాజ్ మాట్లాడారు. ‘రాఘవ్ గత కొంతకాలంగా కంటి సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. చికిత్స కోసం యూకే వెళ్లారు. అక్కడ ఆయనకు మేజర్ కంటి శస్త్ర చికిత్స జరిగింది. ఇది చాలా తీవ్రమైనది. సకాలంలో చికిత్స అందించకపోతే అంధత్వం వచ్చే ప్రమాదం ఉంది. అతను త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. కోలుకున్న వెంటనే తిరిగి భారత్ వచ్చి పార్టీ ప్రచారంలో పాల్గొంటారు’ అని భరద్వాజ్ తెలిపారు.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం : హర్దీప్ సింగ్ పూరి

రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టించేలా దుష్ప్రచారం సాగిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత హర్దీప్ సింగ్ పూరి ఆరోపించారు. తాము రాజ్యాంగాన్ని మార్చాలని కోరుకుంటున్నామని తమలో ఏ ఒక్కరూ చెప్పలేదని అన్నారు. రాజ్యాంగ మార్పులకు సంబంధించిన అంశంలో తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు.రిజర్వేషన్లు, రాజ్యాంగ సవరణపై విపక్షం తప్పుడు విషయాలను ప్రచారంలో పెడుతున్నాయని దీనికి వారు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని కేంద్ర మంత్రి హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటివరకూ కేవలం రెండు దశల పోలింగ్ మాత్రమే ముగిసిందని, ఇంకా ఐదు దశల పోలింగ్ మిగిలిఉందని ఈ ఎన్నికల్లో తాము 400 స్థానాలు గెలుచుకుంటామని హర్దీప్ సింగ్ పూరి ధీమా వ్యక్తం చేశారు.వారసత్వ పన్ను తీసుకువస్తామని కాంగ్రెస్ ప్రొఫెసర్లలో ఒకరైన శ్యాం పిట్రోడా చెబుతున్నారని, అయితే ఆయన వారసత్వ పన్ను చెల్లించాల్సిన సమయంలో మాత్రం వారు కప్పిపుచ్చుకుంటారని ఎద్దేవా చేశారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 లోకల్ తీరుగా కొనసాగుతుందని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ చెప్పారు. మంగళవారం యెల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట మండలాల్లోని పలు కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ధాన్యంలో తేమ శాతాన్ని కొలిచి, తూకం చేసే ప్రక్రియను, తూకం యంత్రాలను, రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని నిర్వాహకులకు సూచించారు. వాతావరణంలో వస్తున్నా మార్పుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాలకనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే టాగ్ చేసిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలని సీఈఓ లకు, మానిటరింగ్ అధికారులకు సూచించినారు. లీగల్ మెట్రాలజీ శాఖా వారు కూడా తూకం యంత్రాలు సరిగా పనిచేస్తున్నాయా పరిశిలించాలని, తూకంలో తేడా రాకూడదని అన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ కేంద్రాలలో నీడ, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు వంటి మౌలిక వసతుల పట్ల ఆరా తీశారు. వడగాలులు వీస్తున్నందున రైతులకు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. ముందుగా ఎలారెడ్డి మండలంలోని శివనగర్, శబ్దాపూర్ , లింగంపేట మండలంలోని శేట్ పల్లి సంగారెడ్డి, నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు, ఆబాద్ నగర్, మళు ్మెద లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఏ చిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలిచ్చామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరం మేరకు లారీలను అందుబాటులో ఉంచాలని లారీ కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. తరచూ మిల్లర్లలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కేంద్రాల నుండి ధాన్యం వచ్చిన వెంటనే దించుకొని, ట్రక్ షీట్ అందజేయాలని, లారీలను వెయిటింగ్ లో పెట్టవద్దని, హమాలీలలను అధిక సంఖ్యలో పెట్టుకోవాలని, ధాన్యం భద్రపరచుటకు స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు. ఎక్కడా గన్ని సంచుల కొరత రాకుండా ప్రతి రోజు మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరితగతిన టాబ్ ఎంట్రీ పూర్తి చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని ఆదేశించామన్నారు. అధికార యంత్రాంగం యావత్తు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పిస్తున్నామని చంద్ర మోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, లింగంపేట తహశీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు

## అయినా మళ్లీ అబద్దాలతో మోసం చేసే యత్నం

## కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క

ఖమ్మం,ఏప్రిల్30: పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలపై స్పందించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలపై ఇంతవరకు స్పందించలేదన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, చిప్ప అందించిన ఘనుడు కెసిఆర్ అన్నారు. మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ పథకాలు అమలు చేశామని తెలిపారు. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. తాము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.


## రఘురామ్ రెడ్డిని భారీ మేజారిటీతో గెలిపించాలి

ఖమ్మం,నగరంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రులు సమావేశం నిర్వహించారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి గా ఖమ్మం నుండి రఘు రామిరెడ్డి నీ భారీ మెజార్టీ తో గెలిపించాలనీ కోరుతున్నాం. లోక్ సభ ఎన్నికలు ప్రచార సమన్వయ కమిటీ ప్రకటిస్తాం. జిల్లా స్థాయి, నియోజక వర్గ స్థాయి కమిటీలు సమన్వయ ఉంటుంది. ఈ దేశాన్ని , ప్రజా స్వామ్యన్ని ఆస్తులను కా పడానికి.. రాహూల్ గాంధీ ప్రయత్నిస్తున్నారు. దేశంలో సంపద, వనరులు ప్రజలకు పంచాలని అనుకుంటున్నారు. క్రోని క్యాప్టలిస్ట్ విధానాలు అవలభిస్తూ పాలన చేస్తున్నది. సహజ వనరులను, వనరులు గడిచిన కొద్దిరోజుగా ...దేశాన్ని బిజెపి దోచుకుంది. ఈ రాస్టాన్ని లూటీ చేసినా బి ఆర్ ఎస్ పాలన ను భిన్నంగా స్వేచ్ఛగా ప్రశాంతంగా నడుపుతున్నం. రాష్ట్రం లో శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర రెడ్డి ఇంట్లో కూర్చొని కరెంట్ పోయింది అని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. ఏ మొహం పెట్టుకొని రాష్ట్రంలో తిరుగుతున్నారు అనీ ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ యెట్టి పరిస్థితులోను ఖాళీ చెపించాం

# రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

## ఎండలకు తోడు ఉక్కపోతలు

హైదరాబాద్,ఏప్రిల్30: రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉకిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగొరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర



సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# సినిమా తీరు


## బాక్సాఫీస్‌లో కొత్త ఆశలు ఏప్రిల్ నెలలో ఇంత దారుణమైన స్లంప్ ఎప్పుడూ చూసి ఉండమేమో.




కరోనా వల్ల వాషౌట్ అయిన 2020 సంవత్సరాన్ని పక్కన పెడితే.. వేసవి సీజన్ మునుపెన్నడూ లేనంతగా వెలవెలబోతోంది ఈ ఏడాది. పెద్ద సినిమాలు లేక ఇప్పటికే కళ తప్పిన బాక్సాఫీస్‌లో.. వేరే చిత్రాలు కూడా సందడి తీసుకురాలేకపోతున్నాయి. గత నెల చివర్లో వచ్చిన 'టిల్లు స్క్వేర్' మినహా ఏ చిత్రమూ ప్రేక్షకులను పూర్తి స్థాయిలో మెప్పించలేకపోయింది. ఏప్రిల్లో వచ్చిన తెలుగు సినిమాలన్నీ కూడా తీవ్ర నిరాశకు గురి చేశాయి. ఒక్కో వారం గడిచేకొద్దీ బాక్సాఫీస్ దగ్గర పరిస్థితి ఇంకా ఇంకా ఘోరంగా తయారవుతోంది. షోలు నడిపించడం కంటే క్యాన్సిల్ చేసి స్క్రీన్లను ఖాళీగా పెట్టుకుంటేనే తక్కువ నష్టమని భావించడం వేసవి సీజన్ ఎంతో ఘోరంగా చెప్పడానికి ఉదాహరణ.ఏప్రిల్ నెలలో ఇంత దారుణమైన స్లంప్ ఎప్పుడూ చూసి ఉండమేమో. ఐతే ఏప్రిల్ తీవ్ర నిరాశకు గురి చేశాక మే నెల కొంత ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ నెలలో కొన్ని క్రేజీ సినిమాలు రిలీజవుతున్నాయి. ఈ నెలలో తొలి వీకెండ్ నుంచే పరిస్థితులు మారే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆ రోజు రిలీజవుతున్న మూడు చిత్రాలూ ప్రేక్షకుల దృష్టిని కొంత ఆకర్షిస్తున్నవే. అల్లరి నరేష్ మళ్లీ తన పాత స్టయిల్ కామెడీ జానర్లో చేసిన 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్‌తో ఆసక్తి రేకెత్తించగలిగింది. ఇక చిన్న సినిమాలతో వరుసగా విజయాలందుకుంటున్న సుహాస్ నుంచి 'ప్రసన్న వదనం' అనే థ్రిల్లర్ మూవీ రాబోతోంది. దాని ట్రైలర్ కూడా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఇంకో వైపు తమిళ అనువాద చిత్రం 'బాక్' హార్రర్ ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేస్తోంది. ఇందులో తమన్నా, రాశి ఖన్నాల గ్లామర్.. వెన్నెల కిషోర్ కామెడీ హైలైట్‌గా కనిపిస్తున్నాయి. ఈ మూడు చిత్రాలతో బాక్సాఫీస్‌లో మళ్లీ జోష్ వస్తుందని ట్రేడ్ ఆశలు పెట్టుకుంది.

## తేజస్వి ప్రకాష్.. స్టన్ అయ్యే గ్లామర్ డోస్

బాలీవుడ్ ముద్దుగుమ్మల గ్లామర్ షోకి కొదవ ఉండదు. అక్కడి భామలు ఒకరిని మించి ఒకరు పోటీ పడుతూ హాట్ ఫోటోలతో గ్లామర్ షో చేస్తూ ఉంటారు. వీరికి ఇన్ స్టాగ్రామ్ లో మిలియన్స్ లో ఫాలోవర్స్ ఉంటారు. సినిమా యాక్టర్స్ తో పాటు సీరియల్ హీరోయిన్స్ కూడా గ్లామర్ షో విషయంలో ముందుంటారు. ఇక సీరియల్స్ ద్వారా కెరియర్ స్టార్ట్ చేసి గ్లామర్ బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుంది తేజస్వి ప్రకాష్. ఈ అమ్మడు హిందీ బిగ్ బాస్ సీజన్ 15 విన్నర్ గా నిలవడం ద్వారా మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. బిగ్ బాస్ నుంచి బయటకొచ్చాక హీరోయిన్ గా మరాఠీలో రెండు సినిమాలు చేసింది. మరో వైపు ప్రైవేట్ మ్యూజిక్ ఆల్బమ్ సాంగ్స్ లలో కూడా తేజస్వి ప్రకాష్ సందడి చేసింది.



వీటి ద్వారా ఈ గ్లామర్ బ్యూటీకి స్టార్ హీరోయిన్ రేంజ్ గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం హిందీలో నాగిని సీజన్ 6 సీరియల్ లో తేజస్వి ప్రకాష్ మెయిన్ లీడ్ చేస్తోంది. ఇదిలా ఉంటే ఇన్ స్టాగ్రామ్ లో తేజస్వి ప్రకాష్ కి 7.4 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. కేవలం ఫోటోషూట్ లలోనే కాకుండా బయట కూడా హాట్ హాట్ కాస్ట్యూమ్స్ తో పార్టీలలో సందడి చేస్తూ ఉంటుంది. ఈ కారణంగా తేజస్వికి బిటౌన్ లో గ్లామర్ క్వీన్ అనే ఇమేజ్ ఉంది. అలాగే రెగ్యులర్ గా హాట్ ఫోటో షూట్ లతో ఇన్ స్టాగ్రామ్ లో తేజస్వి సందడి చేస్తూ ఉంటుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తూ ఉంటాయి. ఎలాంటి హద్దులు పెట్టుకోకుండా ఈ అమ్మడు అందాల ప్రదర్శన చేయడం విశేషం. అందుకే ఇన్ స్టాగ్రామ్ లో తేజస్వి ఫోటోలని ఎక్కువ మంది చూడటానికి ఇష్టపడతారు. తాజాగా వైట్ కలర్ కాస్ట్యూమ్ తో తేజస్వి ప్రకాష్ ఫోటోలకి ఫోజులిచ్చింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. వైట్ స్కర్ట్ లో లెగ్స్ అందాలు చూపిస్తూ వయ్యారాలతో హీటెక్కిస్తున్న తేజస్వి ఫోటోలపై నెటిజన్లు ఆసక్తికరమైన కామెంట్స్ పెడుతున్నారు. ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. కఠినమైన ఎండ ఒక్కోసారి మేలు చేస్తుంది అంటూ తన ఫోటోలకి తేజస్వి ప్రకాష్ ట్యాగ్ లైన్ ఇవ్వడం విశేషం. మరి ఈ స్టిల్స్ తో అమ్మడు ఎలాంటి క్రేజ్ అందుకుంటుందో చూడాలి.

## ఈ ఆహారాలతో మంచి నిద్ర.. ట్రై చెయ్యండి



మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంతో పాటు సరైన నిద్ర అవసరం. నిద్ర మన జీవితంలో కీలక భూమిక పోషిస్తుంది. ప్రతిరోజు 7 గంటల నుంచి ఎనిమిది గంటలపాటు నిద్రపోతే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. మన శరీరంలో ఉండే అనేక సమస్యలను నిద్ర రిపేర్ చేస్తుంది. నిద్ర లేమి ఈ ఆహారాలతో తగ్గుతుంది అయితే చాలామంది నిద్రపోవడానికి తెగ కష్టపడుతూ ఉంటారు. సరిగ్గా నిద్రపట్టక ఇబ్బంది పడుతూ ఉంటారు. అర్ధరాత్రి లేచి కూర్చుని నిద్ర పట్టడం లేదని బాధపడుతూ ఉంటారు. అటువంటి వారు తమ డైట్ లో కొన్ని ఆహారాలను చేర్చుకుంటే హాయిగా నిద్ర పోతారు. మరి ఆ ఆహారాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం.. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు । అభ్యర్థులు । ఎన్నికల తేదీలు ఉన్నపళంగా బీజేపీ అభ్యర్థులకు మోదీ లేఖ: ఏదో తేడా కొడుతోన్నట్టే..!! ఇవి ఆహారంలో తీసుకుంటే నిద్ర సమస్య ఉండదు మనం తీసుకునే ఆహారంలో బాదంపప్పు ఉండేలా చూసుకుంటే, బాదంపప్పు మన జ్ఞాపకశక్తిని మెరుగు పరచడంతో పాటు, నిద్రను కూడా మెరుగుపరుస్తుంది. ఇక నిద్రపోయే ముందు ఒక గ్లాసు పాలు తాగడం వల్ల హాయిగా నిద్ర పడుతుంది. విటమిన్-డి, ఒమేగా ఫ్యాటీ ఆసిడ్స్ ఎక్కువగా ఉండే చేపలను తినడం వల్ల కూడా నిద్రలేమి సమస్య తగ్గుతుంది. ఈ పండ్లతో హాయిగా నిద్ర పోతారు అంతేకాదు మనం తీసుకునే ఆహారంలో పండ్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా కివి పండ్లు, చెర్రీస్, అరటి పండ్లు ఎక్కువగా తింటే హాయిగా నిద్ర పోతారని చెప్పొచ్చు. అరటిపండ్లలో క్యాల్షియం, మెగ్నీషియం రెండు అధికంగా ఉండటం వల్ల ఇవి కండరాలకు విశ్రాంతినిచ్చి, హాయిగా నిద్రపోయేలా చేస్తాయి. వాల్నట్స్ ఎక్కువగా తినడం వల్ల కూడా నిద్ర చక్రం మెరుగుపడుతుంది. ఇది హాయి అయిన నిద్రను మనకు ఇస్తుంది. నిద్రకు బాగా పనికొచ్చే ఆహారాలివే అంతేకాదు మనం తీసుకునే ఆహారంలో డార్క్ చాక్లెట్ కూడా నిద్రకు ఎంతో ఉపయోగపడుతుంది. ఆహారంలో ఓట్స్ చేర్చుకోవడం వల్ల హాయిగా నిద్ర పడుతుంది. తేనెను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి నిద్ర వస్తుంది. పప్పులు ప్రోటీన్లకు అద్భుతమైన మూలకం కాబట్టి, మన ఆహారంలో పప్పులు ఎక్కువగా ఉండేలా చూసుకుంటే హాయిగా నిద్ర వస్తుంది. కాబట్టి నిద్రలేమి సమస్యతో బాధపడేవారు సుఖంగా నిద్ర పోవడానికి ఈ ఆహారాలను మీ భోజనంలో ఉండేలా చూసుకోండి.

## తమలపాకులను వీరు అస్సలే తినకూడదు

చాలామంది ప్రతిరోజూ తమలపాకులను తింటూ ఉంటారు. తమలపాకులు చాలామంది ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. తమలపాకులను తింటే ఆహారం జీర్ణం అవుతుందని, జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయని చెప్తారు. అది వాస్తవమే అయినప్పటికీ కొన్ని రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు తమలపాకులను తినకూడదని సూచిస్తున్నారు. తమలపాకులను వీరు తినకూడదు ముఖ్యంగా ఆరు రకాల సమస్యలతో బాధపడుతున్నవారు తమలపాకులను తినకూడదు. కొన్ని రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ఇవి ఏమాత్రం మంచిది కాదు. అదేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎక్కువ చెమట పట్టేవారు తమలపాకులను తినకూడదు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు । అభ్యర్థులు । ఎన్నికల తేదీలు ఉన్నపళంగా బీజేపీ అభ్యర్థులకు మోదీ లేఖ: ఏదో తేడా కొడుతోన్నట్టే..!! బీపీ, షుగర్ ఇలా ఉంటే తమలపాకులు తినకూడదు అంతేకాదు రక్తంలో చక్కెర తక్కువ ఉన్నవారు తమలపాకులను వైద్యులను సంప్రదించిన తర్వాత మాత్రమే తినాలి. వారు తినకుండా ఉంటేనే మంచిది. మరికొన్నిసార్లు రక్తపోటు ఎక్కువగా ఉండేవారు తమలపాకులను రోజు తినకూడదు. దంతాలు పసుపు రంగులో ఉన్నవారు తమలపాకులను తినకూడదని చెబుతారు. ఎందుకంటే తమలపాకులను తింటే దంతాలు మరింత పసుపు పచ్చ గాను, వికారంగా తయారవుతాయి . హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారికితమలపాకులు డేంజర్ మహిళలు ఎక్కువగా తమలపాకులను తీసుకుంటే ఈస్ట్రోజన్ హార్మోను ఉత్పత్తి తగ్గుతుంది. అటువంటి సమయంలో మహిళలలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది.

## ప్రభాస్ ఛాన్స్ ఇచ్చాడు..బన్నీ ఇంకా ఇవ్వడా?

ప్రభాస్ తో మారుతి సినిమా అనే ప్రకటన రాగానే అంతా షాక్ అయిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ మారుతి సినిమానా? అంటూ ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఆ కాంబోలో ప్రాజెక్ట్ ఎలా సెట్ అయిందని సందేహాలు తెరపైకి వచ్చాయి.ఫైనల్ గామారుతి కామెడీ కంటెంట్ కి ప్రభాస్ పెద్ద ప్యాన్ అన్నసంగతి తర్వాత వెలుగులోకి రావడంతో మ్యాటర్ అర్ధమైంది. అదే నమ్మకంతో 'రాజా సాబ్' చేస్తున్నాడు. సినిమాపై మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇంతవరకూ బాగానే ఉంది. నమ్మి డార్లింగ్ మారుతికి అవకాశం బాగానే ఇచ్చాడు. కానీ నమ్మిన బన్నీ మాత్రం ఇంకా మారుతికి అవకాశం ఇవ్వడం లేదు. అతడితో మారుతి సినిమా చేయాలని ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నది ఓపెన్ సీక్రెట్. మారుతికి దర్శకుడిగా పేరు వచ్చిన నాటి నుంచి బన్నీతో ఛాన్స్ కోసం వెయిట్ చేస్తున్నాడు. నాని...వెంకటేష్ లతో పనిచేసాడు ఇప్పటికే.. చివరికి చిరంజీవి లాంటి స్టార్ హీరో కూడా మారుతికి అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించారు గానీ...బన్నీనుంచి మాత్రం పిలుపు రావడం లేదు. ంశ్రీబనీ ఖీవజీట - 'విశ్వంభర'లో మైండ్ బ్లాంక్ అయ్యే ట్విస్ట్ ఇదే మరి ఆ అవకాశం కూడా దగ్గర్లోనే ఉన్నట్లు చెప్పొచ్చు . 'రాజాసాబ్' తో గనుక డార్లింగ్ కి బ్లాక్ బస్టర్ ఇస్తే బన్నీ నుంచి పిలుపు పెద్ద విషయం కాదు. ట్యాలెంట్ ని ఎంకరేజ్ చేయడంలో ముందుంటాడు. పైగా మారుతి బన్నీ కావాల్సిన వాడిగా భావిస్తారు. ట్యాలెంట్ తో ఎదిగిన ప్రతిభావంతుడి మారుతికి ఓ గుర్తింపు ఉంది. కానీ కంటెంట్ పరంగా ఇంకా మారుతి షైన్ అవ్వాల్సి ఉంది. లఇప్పటికే అతడిపై ఉన్నకొంత నెగివిటీని తొలగించుకోలగాడు. సాఫ్ట్ కంటెంట్ తో సినిమాలు చేస్తున్నాడనే ప్రశంసలు అందుకుంటున్నాడు. కాబట్టి బన్నీకి అతి చేరువలోనే మారుతి ఉన్నాడనొచ్చు. అందుకు రాజాసాబ్ హిట్ కీలక పాత్ర పోషిస్తుంది. మారుతి ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ కూడా. పుష్ప-2 విజయంతో ఆ క్రేజ్ రెట్టింపు అవుతుంది. అటుపై అట్లీతో సినిమా చేస్తాడు. మారుతి కథ రాసే ముందు ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని రాయాల్సి ఉంది సుమా.



## అందానికే మరో అందం....



## రాజాధిరాజాగా అల్లరోడు.. సాంగ్ ఫుల్ క్రేజీ!

టాలీవుడ్ లో ఒకప్పుడు కామెడీ ఎంటర్టైనర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను హీరో అల్లరి నరేష్ ఓ రేంజ్ లో అలరించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న ఈ హీరో.. వైవిధ్యమైన సినిమాలతో మెప్పించారు. నాంది, ఉగ్రం అంటూ సీరియస్ కంటెంట్ చిత్రాలతో ఆడియన్స్ ముందుకు వచ్చారు. మళ్లీ చాలా కాలం తర్వాత కామెడీ మూవీ 'ఆ ఒక్కటీ అడక్కు'తో త్వరలోనే సందడి చేయనున్నారు. డైరెక్టర్ మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జాతి రత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. తెలుగు ప్రేక్షకుల్లో చిట్టిగా మనసు దోచుకున్న ఫరియా.. ఈ సినిమాతో మరో హిట్ కొట్టాలని ట్రై చేస్తోంది. ఇప్పటికే 'ఆ ఒక్కటీ అడక్కు' మూవీ నుంచి రిలీజైన టీజర్, ట్రైలర్ మంచి రెస్పాన్స్ అందుకుని పాజిటివ్ బజ్ క్రియేట్ చేశాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో మ్యూజిక్ ప్రమోషన్స్ జోరుగా చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్ కు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. రీసెంట్ గా హమ్మమ్మో రొమాంటిక్ సాంగ్ ను రిలీజ్ చేసిన మేకర్స్.. ఇప్పుడు రాజా ధి రాజా పాట గ్లింప్స్ ను స్టార్ డైరెక్టర్ మారుతి చేతుల మీదుగా విడుదల చేయించారు. మే 1వ తేదీన ఫుల్ సాంగ్ ను రివీల్ చేస్తామని సోషల్ మీడియాలో మేకర్స్ ప్రకటించారు. మే3వ తేదీన బిగ్ స్క్రీన్ పై ఈ పాట ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందిస్తుందని ట్వీట్ చేశారు. భాస్కర్ భట్ల అందించిన లిరిక్స్ ను హస్కీ వాయిస్ తో మోహనా భోగరాజు, ధనుంజయ్ సీపాన సూపర్ గా పాడారు. గోపీసుందర్ మ్యూజిక్ కూడా క్రేజీగా ఉంది. ఇక సాంగ్ అంతా ఫన్నీగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. పాటలో అల్లరి నరేష్ రాజు గెటప్ లో ఉండగా.. స్వయంవరం జరుగుతున్నట్లు చూపించారు. బిగ్ బాస్ హరితేజ క్రేజీ ఇన్విటేషన్ తో రాణి వచ్చి విల్లు విరిచేస్తోంది. ఆ తర్వాత అంతా ఫుల్ డ్యాన్స్ చేస్తున్నట్లు చూపించారు. సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ఈ రాజాధిరాజా సాంగ్.. క్రేజీగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక చిలకా ప్రొడక్షన్ బ్యానర్ పై రాజీవ్ చిలకా.. ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుత యువతకు బాగా కనెక్ట్ అయ్యే కథతో ఈ సినిమా తీశామని ఇటీవల ఆయన తెలిపారు. మూవీ అంతా ఫన్ తో నిండి ఉంటుందని కూడా చెప్పారు. మరి ఈ మూవీతో అల్లరి నరేష్ ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.




## లక్నోతో మ్యాచ్‌కు ముందు ముంబైకి బిగ్ షాక్..

### ఫిట్‌గా మారిన టీమిండియా ఫ్యూచర్ బుమ్రా.. హార్దిక్ ఖాతాలో మరో ఓటమి?



ముంబై ఇండియన్స్‌తో జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో మయాంక్ యాదవ్ జట్టులో ఉంటాడని లక్నో సూపర్ జెయింట్స్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ధృవీకరించారు.దీంతో ఇప్పటికే వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి దూరంగా వెళ్తోన్న ముంబై జట్టుకు.. ఇది పిడుగులాంటి వార్తే అనడంలో ఎలాంటి సందేహం లేదు. కారణం, మయాంక్ అగర్వాల్ ఇప్పటికే తన పదునైన బౌలింగ్‌తో బ్యాటర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. అయితే, గాయం కారణంగా గత మ్యాచ్‌ల్లో ఆడలేదు. ప్రస్తుతం ఫిట్‌నెస్ సాధించి, రీఎంట్రీకి సిద్ధమయ్యాడని ఫ్రాంచైజీ పేర్కొంది."మయాంక్ ఫిట్‌గా ఉన్నాడు. అతను తన ఫిట్‌నెస్ పరీక్షలన్నింటిలో ఉత్తీర్ణుడయ్యాడు. అతను తిరిగి జట్టులోకి రావడానికి మేం సంతోషిస్తున్నాం. రేపటికి 12 మంది సంభావ్యతను కలిగి ఉన్నాం"అంటూ మోర్కెల్ వెల్లడించాడు.శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఓటమి తర్వాత దక్షిణాఫ్రికా ఆటగాడు తన జట్టు నుంచి మెరుగైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఓటమి తర్వాత చర్చనీయాంశమైన విషయం ఏమిటంటే, రవి బిష్ణోయ్ ఇన్నింగ్స్‌లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేయడమేనని చెబుతున్నాడు."వ్యూహాత్మకంగా, కొన్నిసార్లు ఓ నిర్ణయం మమ్మల్ని నిరాశపరుస్తుంది. దాని నుంచి పాఠాలు తీసుకోవాలి. బ్యాటర్లకు వ్యతిరేకంగా బిష్ణోయ్ కోసం ఒక నిర్దిష్ట గేమ్ ప్లాన్ ఉంది. దురదృష్టవశాత్తు, ఆ కుర్రాళ్లకు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కెప్టెన్సీ దృక్కోణంలో, మేం అతనిని వెనక్కి తీసుకున్నాం. మేం తప్పు చేశాం" అని మోర్కెల్ అన్నాడు."మొత్తం 24 బంతుల్లో ఒత్తిడికి గురయ్యాం. అయితే, బ్యాటర్లు ఆడుతున్న తీరును బట్టి వికెట్లు తీయడానికి కూడా అవకాశాలు ఉంటాయి. మేం నిజాయితీగా ఉంటే, బహుశా ఆట మారవచ్చు. బౌలర్‌పై అంచనాలు కూడా మారాలి' అంటూ తప్పులను గుర్తుచేసుకున్నాడు.లక్నో ప్రస్తుతం స్టాండింగ్స్‌లో ఐదో స్థానంలో ఉంది. ప్లేఆఫ్స్ స్థానం కోసం పోటీలో ఉంది. అయితే, ముంబయి ఇండియన్స్ ముందుకు సాగాలంటే మిగిలిన మ్యాచ్‌లు గెలవాలి. మొదటి నాలుగు స్థానాలను ఛేదించేందుకు తమ జట్టు తనకు తానుగా మద్దతు ఇచ్చిందని ఆఫ్ స్పిన్నర్ కుమార్ కార్తికేయ చెప్పాడు."మాకు ఒత్తిడి లేదు. ఇంతకుముందు కూడా ఇలాంటి పరిస్థితుల్లోనే ఉన్నాం. గత సంవత్సరం, మేం అర్హత సాధించడానికి చివరికి చాలా గేమ్‌లను గెలవవలసి వచ్చింది. మేం దానిని పూర్తి చేశాం. కాబట్టి ఇప్పుడు కూడా సాధించగలమని చాలా సానుకూలంగా ఉన్నాం. క్రికెట్‌లో ఎత్తుపల్లాలు ఒక భాగం. ఎలా మెరుగుపడాలనే దానిపైనే దృష్టి సారిస్తున్నాం' అంటూ కార్తికేయ తెలిపాడు.లక్నో సూపర్ జెయింట్స్:క్వింటన్ డి కాక్, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్ కీపర్), మార్కస్ స్టోయినిస్, దీపక్ హుడా, నికోలస్ పూరన్, ఆయుష్ బడోని, కృనాల్ పాండ్యా, ఇండియన్స్:రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ (కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నెహాల్ వధేరా, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), టిమ్ డేవిడ్, మహమ్మద్ నబీ, పీయూష్ చావ్లా, గెరాల్డ్ కోయెట్జీ, జస్ప్రీత్ బుమ్రా.

## ప్రపంచకప్‌ను శాసించిన హిట్‌మ్యాన్.. భారత కెప్టెన్ గణాంకాలు చూస్తే ఆశ్చర్యపోతారంతే..

ఈరోజు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పుట్టినరోజు. రోహిత్ శర్మ 37 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ రోజు తన పుట్టినరోజును ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాడు.రోహిత్ శర్మ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. యువరాజ్ సింగ్ సహా పలువురు క్రికెటర్లు అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భారత కెప్టెన్ పుట్టినరోజు సందర్భంగా, అతని మూడు ప్రపంచ కప్ రికార్డుల గురించి, ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ ఎలా పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.